



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు

» ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు మేలు జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో శుక్రవారం ఎమ్మెల్యే పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకాంక్షలకనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కొత్తగా ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. పేదల సొంతింటి కలను కాంగ్రెస్ సాకారం చేస్తున్నదని చెప్పారు. కల్వకుర్తి నియోజకవర్గంలో రూ.వెయ్యి కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, యాట నర్సింహ, భట్టు కిషన్‌రెడ్డి, సూదిని కొండల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బీచ్యనాయక్, హన్మనాయక్, రవీందర్, విజయ్ రాథోడ్, జగన్, రామకృష్ణ, శంకర్, రాములు, వెంకటయ్య, వెంకటేశ్, మహేందర్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టిప్పలపల్లి గ్రామంలో బ్యాంక్ ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే నారాయణ రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.



రైతులతో సంస్థ ప్రతినిధులు

నూనె గింజల సాగుతో అధిక లాభాలు

షాబాద్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): నూనె గింజల సాగుతో అధిక లాభాలు ఆర్జించవచ్చని నూనె గింజల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌కే మాథుర్ అన్నారు. భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ రాజేంద్రనగర్‌లో 49వ ఫౌండేషన్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా షాబాద్ మండలం మల్లారెడ్డిగూడ, తిర్మలాపూర్ గ్రామాల్లో కుసుమ పంట సాగు చేసిన రైతులను సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌కే, మాథుర్, కావేరి అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ వి.ప్రవీణ్‌రావు రైతులను సన్మానించారు. కార్యక్రమంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, రైతులు మాణిక్యం, శ్రీనివాస్, సుగుణమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు యాచారానికి కిషన్‌రెడ్డి రాక



యాచారం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నేడు యాచారంకు రానున్నారని మండల వ్యవసాయాధికారి రవినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ వారణాసిలో కిసాన్‌సమ్మాన్ నిధి పథకం ప్రారంభించనున్న నేపథ్యంలో శనివారం యాచారం రైతు వేదికలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని పేర్కొన్నారు. పథకం ఉద్దేశాలను ఆయన రైతులకు వివరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారులతో పాటు కేంద్రియ మెట్ట వ్యవసాయ పరిశోధనా కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పాల్గొంటారని వివరించారు. మండల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.



వరద రాలె.. చెరువులు నిండలె

ఆక్రమణలతో వరద కాల్వలు ధ్వంసం
భారీ వర్షాలు కురిసినా చేరని నీరు
వెలవెలబోతున్న మక్సోనికుంట, వేంకటేశ్వర చెరువు
ఆందోళనలో అన్నదాతలు

6

కార్యకర్తల కష్టం వల్లనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అలాంటి వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో న్యాయం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచేందుకు నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్రలో భాగంగా శుక్రవారం పరిగిలోని ఎస్ గార్డెన్స్‌లో ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు.



మొక్క నాటుతున్న రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి, పక్కన పీసీసీ చీఫ్, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

మీ కష్టంతోనే అధికారంలోకి..

కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాం

- కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలవాలి
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- నూలు వడికి ఉత్సాహపరిచిన మీనాక్షీ నటరాజన్
- పరిగిలో ఎమ్మెల్యేలు, ముఖ్య నేతల సమావేశం



సమావేశానికి హాజరైన నేతలు

పరిగి/పూడూరు/దోమ, ఆగస్టు1 (ఆంధ్రజ్యోతి): అధికారంలో లేని పదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి పార్టీ బలోపేతానికి కష్టపడుతూ పోరాటం చేసిన కార్యకర్తలు గుండెల్లో ఉన్నారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజల్లో గుర్తింపు ఉండి, గెలిచే సత్తా ఉన్న వారిని ఎన్నికల బరిలో దింపడమే కాకుండా దగ్గరుండి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని మెజార్టీ స్థానాలను గెలుపించుకోవాలని సూచించారు. వికారాబాద్ జిల్లా నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విషయాన్ని మీరు గుర్తుంచుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో

మిగతా 7వ పేజీలో...



శ్రమదానం చేస్తున్న పీసీసీ చీఫ్ మహేశ్, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మంత్రి పొన్నం

శ్రమదానం.. మొక్కలు నాటిన నేతలు

పరిగి పట్టణ పరిధిలోని టీజీ గిరిజన బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉదయం శ్రమదానం చేసి మొక్కలు నాటారు. మీనాక్షీ నటరాజన్ స్వయంగా పారతో గంపల్లో మట్టిని నింపి శ్రమదానం చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అనితారెడ్డి తదితరులు శ్రమదానంలో పాల్గొన్నారు. ఒక టిప్పర్ మట్టిని పాఠశాల మైదానంలో గంటన్నరకు పైగా శ్రమదానం చేసి ఆ మట్టిని చదును చేశారు. ఆ తర్వాత వారంతా మొక్కలు నాటారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

ఆమనగల్లు/నందిగామ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. జీవో నంబర్ 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు తగిన న్యాయం చేయాలన్నారు. శుక్రవారం కడ్తాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పద్మావతమ్మ, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణారెడ్డి, నాయకులు ఇంద్రారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రామ్మోహన్, తదితరులు ఉన్నారు.

పదోన్నతులు కల్పించాలి

ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు సామల మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నందిగామ మండల కేంద్రంలోని ప్రాథమిక, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతోపాటు మండల పరిధిలోని మేకగూడ, మామిడిపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ సభ్యత్వాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జ్ఞానేశ్వర్‌రెడ్డి, కృష్ణ, ప్రతాప్‌రెడ్డి, కృష్ణారెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకటేష్, జంగయ్య, ఆనందం, భూపాల్‌రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న కృష్ణారెడ్డి

ప్రశాంతంగా గ్రీన్‌ఫార్మాసిటీ భూసర్వే

హద్దులను గుర్తించిన రెవెన్యూ, టీజీఐఐసీ సిబ్బంది

యాచారం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): యాచారం మండలంలోని మేడిపల్లిలో హైదరాబాద్ గ్రీన్‌ఫార్మాసిటీ కోసం సేకరించిన 11 వేల భూముల సర్వే శుక్రవారం రెండో రోజు ప్రశాంతంగా కొనసాగింది. గురువారం 45 ఎకరాలు, శుక్రవారం 80 ఎకరాలను అధికారులు సర్వే చేశారు. సర్వే నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు, యాచారం సీఐ సత్యనారాయణ పర్యవేక్షణలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. సర్వే తీరును ఇబ్రహీంపట్నం ఆర్‌డీవో అనంతరెడ్డి పర్యవేక్షించి రెవెన్యూ, టీజీఐఐసీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆర్‌డీవో మాట్లాడుతూ.. ఫార్మాసిటీ భూముల సర్వేపై అపోహలు వీడాలని, పరిహారం, ప్లాట్లు ఇచ్చిన భూములను మాత్రమే సర్వే చేసి హద్దులు గుర్తిస్తున్నామని స్పష్టం చేశారు. కోర్టు వివాదంతో పాటు పట్టాభూముల జోలికి వెళ్లడం లేదన్నారు.



మేడిపల్లిలో భూ సర్వేను పరిశీలిస్తున్న ఆర్‌డీవో అనంతరెడ్డి

తల్లిపాలే శిశువుకు జీవన రక్షణ

» ఇబ్రహీంపట్నం సీడీపీవో వినితాదేవి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): శిశువు జీవన రక్షణకు అత్యంత ప్రభావవంతమైనవి తల్లిపాలని, పుట్టిన గంటలోనే పిల్లలకు పట్టించాలని ఇబ్రహీంపట్నం సీడీపీవో వినితాదేవి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల పరిధి నాగన్‌పల్లి గ్రామంలో గర్భిణులు, బాలింతలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యతనిద్దామన్నారు. తల్లిపాలు పిల్లల్లో విరోచనాలు, న్యూమోనియా తదితర వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయన్నారు. అంతేకాకుండా అధిక బరువు, మధుమేహం వంటి సమస్యల నుంచి కాపాడతాయన్నారు. పిల్లల్లో మేధస్సు పెంచుతాయన్నారు. బిడ్డకు రెండేళ్లు వచ్చే వరకు తల్లి పాలు కచ్చితంగా ఇవ్వాలని సూచించారు. బిడ్డకు ఆరు నెలల తర్వాత తల్లిపాలతోపాటు అదనపు పోషకాహారం ఇవ్వాలని, అప్పుడే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పల్లవి, అంగన్‌వాడీ టీచర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీడీపీవో వినితాదేవి



రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

రంగారెడ్డిఅర్బన్/యాచారం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని వివిధ కళాశాలలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులు 2025-26 సంవత్సరానికి గాను పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాల మంజూరుకు ఈ పాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 30వరకు http\telangana.egg.gov.in వెబ్‌సైట్‌లో అప్లయ్ చేసుకోవాలని సూచించారు.

సుస్థిర అభివృద్ధి సాధనే లక్ష్యం

» పకడ్బందీగా వంద రోజుల ప్రణాళిక అమలు
» రాష్ట్ర పురపాలక శాఖ జాయింట్ డైరెక్టర్ సంధ్య

ఆమనగల్లు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పట్టణాల సుస్థిర అభివృద్ధి సాధనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు రాష్ట్ర మున్సిపల్ శాఖ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ సంధ్య అన్నారు. మున్సిపాలిటీలలో మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. అనంతరం వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శంకర్‌నాయక్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే అమృత్ వాటర్ సప్లయ్ పథకం కింద రూ.32కోట్లతో నిర్మించే వాటర్ ట్యాంక్ స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా ఆమనగల్లు పట్టణంలో సీజనల్ వ్యాధులపై వైద్యారోగ్య శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అలాగే వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రైతువేదిక వద్ద మొక్కలు నాటారు. తాగునీరు, పారిశుధ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ఆమె వెంట ఎంపీహెచ్‌ఈవో తిరుపతిరెడ్డి, టీపీవో వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు రైతు వేదిక వద్ద మొక్క నాటుతున్న జేడీ సంధ్య

ఏఐ పట్టేసింది!

ఫేక్ హాజరుతో విధులకు డుమ్మా

- జిల్లాలో పంచాయతీ కార్యదర్శుల నిర్వాకం
- విధులకు రాకుండానే ఇతరుల ఫొటోతో హాజరు నమోదు
- దొంగ హాజరును గుర్తించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్
- అడ్డంగా దొరికిన ఇద్దరు కార్యదర్శులు.. సస్పెన్షన్
- మరో ఎనిమిది మందికి షోకాజ్ నోటీసులు
- త్వరలోనే వారిపై వేటుకు రంగం సిద్ధం



షాద్‌నగర్ : భీమారం గ్రామ పంచాయతీ కార్యాలయం

రంగారెడ్డి అర్బన్/ఆమనగల్లు/షాద్‌నగర్/ షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కొందరు పంచాయతీ కార్యదర్శులు ఫేక్ హాజరుతో విధులకు ఎగనామం పెడుతున్నారు. లొకేషన్‌లో ఫొటో తీసినట్లు ఫేక్ అటెండెన్స్ వేసుకుంటూ గ్రామ పంచాయతీకి వెళ్లకుండా ఫంక్షన్లు, సొంత పనులు చేసుకుంటున్నారు. ఫేక్ అటెండెన్స్ వేస్తున్న కొందరు కార్యదర్శులు ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)కు అడ్డంగా దొరికిపోయారు. ఆమనగల్లు మండలం సింగంపల్లి కార్యదర్శి జంగయ్య, ఫరూక్‌నగర్ మండలం భీమారం కార్యరదర్శి అనిల్‌కుమార్‌పై ఫేక్ అటెండెన్స్ వ్యవహారంలో సస్పెన్షన్ వేటు పడింది. వీరితో పాటు మరో ఎనిమిది మందిపై అభియోగాలు రావడంతో షోకాజ్ నోటీసులు జారీ చేశారు. త్వరలో వీరిపై కూడా చర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధం చేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలులో గ్రామ పంచాయతీ కార్యదర్శులది కీలక పాత్ర. ప్రభుత్వ పథకాలు సక్రమంగా లబ్ధిదారులకు చేరాలంటే వారు నిజాయితీగా విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఉద్యోగులు నిత్యం వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. వారి నివాసాలు పట్టణాల్లో ఉండటంతో సమయపాలన పాటించడం లేదు. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పటం లేదు. కార్యదర్శులు విధులకు

మిగతా 8వ పేజీలో...

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



పంచాయతీ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. ఫేక్ అటెండెన్స్ వ్యవహారంలో ఇప్పటికే ఇద్దరు కార్యదర్శులను సస్పెండ్ చేశాం. ఇంకా ఎనిమిది మంది కార్యదర్శులపై చర్యలు తీసుకోనున్నాం. ఇటీవలే ఓ కార్యదర్శికి ఒక రోజు సర్వీసు కట్ చేశాం. ఫైల్ కలెక్టర్‌కు నివేదించాం. షోకాజ్ నోటీసు కూడా జారీ చేయడం జరిగింది. ఏసీపీకి చిక్కినట్టే చిక్కి తప్పించుకుని, విధులకు ఎగనామం పెట్టిన ఓ సెక్రటరీపై సస్పెన్షన్ వేటు పడింది. వారం పది రోజుల్లోనే ఐదుగురు సస్పెండ్ అయ్యారు. వనమహోత్సవ కార్యక్రమం అమలులో విధి నిర్వహణలో అలసత్వం వహించడంతో ఇటీవలె ఇబ్రహీంపట్నం డివిజన్‌లో 15 మందికి షోకాజ్ నోటీసులను జారీ చేశాం. త్వరలో బయోమెట్రిక్, ఫేస్ రీడింగ్, ఐరిష్ అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

- సురేశ్‌మోహన్, జిల్లా పంచాయతీ అధికారి



వరద రాలె.. చెరువులు నిండలె

ఆక్రమణలతో వరద కాల్వలు ధ్వంసం
భారీ వర్షాలు కురిసినా చేరని నీరు
వెలవెలబోతున్న మక్సోనికుంట, వేంకటేశ్వర చెరువు
ఆందోళన చెందుతున్న అన్నదాతలు


చుక్క నీరు చేరని మక్సోనికుంట


నీరులేక వెలవెలబోతున్న వేంకటేశ్వర చెరువు

కేశంపేట, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): సమృద్ధిగా వర్షాలు కురిసినా చెరువుల్లోకి నీరు చేరలేదు. చెరువుల్లోకి వెళ్లే వరద కల్వలు ఎక్కడికక్కడ ధ్వంసం కావడంతో వర్షపు నీరు చెరువుల్లోకి చేరే పరిస్థితి లేకుండా పోయింది. మండలంలో జూలై నెలలో సాధారణ వర్షపాతం 136.0 ఎంఎం కురువాల్సి ఉండగా 160.7 వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం కంటే 24.7 ఎంఎం అధికంగా కురిసింది. అయినా మండల కేంద్రంలో ఉన్న రెండు చెరువులు నీరు లేక వెలవెలబోతున్నాయి. మండల కేంద్రంలో కొత్తపేట రోడ్డులోని వేంకటేశ్వర చెరువులోకి చుక్క నీరు చేరలేదు. గతంలో ఉన్న నీరు మాత్రమే చెరువులో దర్శనమిస్తోంది. షాద్‌నగర్ రోడ్డులో ఉన్న మక్సోని కుంటలోకి సైతం వరద నీరు రాలేదు. మక్సోని కుంటకు వర్షపు నీరు వచ్చే పాటు కాలువలు ధ్వంసం కావడంతో చెరువులోకి నీరు చేరలేదు.

ఆక్రమణలతో కాల్వలు ధ్వంసం

వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తున్నా ప్రజలు పెద్దగా పట్టించుకోవడంలేదు. అంతేకాకుండా వారి స్వార్థం కోసం సహజ సిద్ధంగా ఏర్పడిన వాగులు, కాల్వలను ఆక్రమించడంతో వరద నీరు చెరువుల్లోకి చేరకుండా వృథాగా పోతోంది. కొందరు రైతులు తమ వ్యవసాయ భూముల్లో నుంచి ఉన్న వాగులు కనబడకుంట చదునుచేసి వ్యవసాయం చేసుకుంటున్నారు. ఇలా వర్షపు నీరు చెరువులోకి చేరకుండా వృథాగా పోతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాలు కాలువలను పునరుద్ధరిస్తే వర్షపు నీటిని ఒడిసి పట్టుకునే వీలుంటుంది.

చెరువుల్లోకి నీళ్లు రాలేదు



కేశంపేట మండల పరిధిలో పెద్దగా వర్షాలు పడలేదు. గ్రామ సమీపంలోని చెరువులోకి నీరు రాలేదు. జూలైలోనే వారంపాటు వర్షాలు కురిసినా వాగులు పారలేదు. మంగళగూడ, తులవానిగడ్డ, అల్వాల గ్రామాల్లో కురిసిన వర్షానికి కేశంపేట పెద్దవాగు పారింది. కానీ చెరువులోకి నీరు రాలేదు.

- తలసాని వెంకట్ రెడ్డి - కేశంపేట



బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించాలి

మేడ్చల్ టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవల కోసం వచ్చే వారికి తక్షణమే వైద్య సేవలు అందించటానికి ఆస్పత్రి సిబ్బంది సిద్ధంగా ఉండాలని జీవీకే, ఈఎంఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ రమణా రావు అన్నారు. ఈఎంఆర్ఐ అందజేస్తున్న సేవల్లో భాగంగా శుక్రవారం జీవీ రమణారావు మేడ్చల్‌లోని సీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య పరికరాలు, ఆస్పత్రిలో కల్పిస్తున్న వసతులను, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. తమ సంస్థ సేవలను మరింత విస్తరిస్తున్నామని తెలిపారు. విపత్కర సరిస్థితుల్లో వైద్యం కోసం కబురు అందుకున్న వెంటనే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సమీప ఆసుపత్రికి తరలిస్తున్నామన్నారు. మందులు, వైద్య పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. స్థానికంగా నిర్మిస్తున్న వైద్య విధాన పరిషత్ ఆస్పత్రి భవనాన్ని పరిశీలించారు. ఆయన వెంట మేడ్చల్ సీహెచ్‌సీ డాక్టర్లు మాధవి లత, దీప్తి, డీఈఓ అరుణ్, 108 సిబ్బంది ఉన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న జీవీ రమణారావు

ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

యాచారం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటీని రద్దు చేసి ఎన్నికల ముందు ఓటర్లకిచ్చిన మాటను నిలుపుకోవాలని, ఈ విషయమై సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడాలని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమి ఈ సభ్యులు కవుల సరస్వతి, గణేష్ కోరారు. ఈ మేరకు శుక్రవారం పరిగి పాదయాత్రలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్ వినతిపత్రమందించారు. భూసేకరణను రద్దు చేయాలని కోరారు. కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భూములను స్వాధీనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దీనిపై సమీక్షించి తగిన నిర్ణయం తీసుకుంటామని మీనాక్షీనటరాజన్ అన్నారు.


మీనాక్షీనటరాజన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు


పాదయాత్రలో భాస్కర్‌రెడ్డి

పాదయాత్రతో కాంగ్రెస్‌కు ప్రజాదరణ

టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తలపెట్టిన పాదయాత్రతో మారుమూల గ్రామాల్లో కూడా పార్టీ మరింత బలపడుతుందని టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. పాదయాత్ర రెండో రోజు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి కేఎల్లార్‌తో కలిసి పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో మీనాక్షీనటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి, కృష్ణానాయక్, మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలి

మొయినాబాద్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వచ్చిన హామీని నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారులు డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు యాదిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీనటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామని హామీని నెరవేర్చాలని కోరారు. విష్ణువర్ధన్, నర్సింహాగౌడ్, మహిపాల్, బలరాం ఉన్నారు.


పీసీసీ అధ్యక్షుడు, మీనాక్షీనటరాజన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉద్యమకారులు






గీతా, విష్ణు సహస్ర నామ పారాయణం చేస్తున్న భక్తులు

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

కేశంపేట, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బీసా కరుణాకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామంలోని శివాలయంలో శుక్రవారం గీతా, విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పారాయణంలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీసా కవిత- కరుణాకర్ రెడ్డి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, రంగయ్య, గుత్తి శేఖర్, చంద్రయ్య, రాఘవేందర్, నిరంజన్, లక్ష్మయ్య, పాండు, కరుణ, వెంకట్ రెడ్డి, విజయలక్ష్మి, శోభ పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పేదలకు సీఎంఆర్ఎఫ్ వరమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలోని 62మంది లబ్ధిదారులకు రూ.35.25 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతోపాటు ప్రజారోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు పూర్తి వైద్యాన్ని అందించేందుకు ఎల్‌వోసీలను అందజేస్తున్నామన్నారు. పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మొదటి విడత నిధులు మంజూరు కావడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యేను సన్మానించారు.

మీ కష్టంతోనే అధికారంలోకి..



లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి, తదితరులు

ప్రజా ప్రభుత్వం వచ్చాకే సంక్షేమం

ఐటీ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

ఎల్‌బీనగర్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ప్రజా ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రంలో అర్హులకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఐటీ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కర్మన్‌ఘాట్‌లోని కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, కార్పొరేషన్ చైర్మన్లు మల్‌రెడ్డి రాంరెడ్డి, చల్లా నర్సింహారెడ్డి, కాంగ్రెస్ జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు వెంకటేశ్వర్‌రెడ్డి, సుజాతానాయక్, జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి, పీసీసీ మాజీ కార్యదర్శి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్‌బీనగర్ పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలో లేనివిధంగా రేషన్‌కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం సంక్షేమంతోపాటు అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.

'ఇందిరమ్మ' లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలి

కందుకూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లు లు చెల్లించాలని సహకార సంఘం డైరెక్టర్ ఎస్. వెంకట్‌రాంరెడ్డి శుక్రవారం ఎంపీడీవోకు సరితకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు నిబంధనల మేరకు ఇంటి ని ర్మాణం చేపట్టినా మొదటి విడతగా బిల్లులు ఎందుకు మంజూరు చేయడం లేదని అన్నారు. లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయనతో లబ్ధిదారులు ఉన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

తలకొండపల్లి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్‌రెడ్డి అన్నారు. వెల్జాల గ్రామంలో శుక్రవారం లబ్ధిదారులకు మంజూరైన రేషన్ కార్డులను నాయకులతో కలిసి ఆయన అందజేశారు. నాయకులు అజీజ్, అశోక్‌బాబు, ఎండీ ఆరిఫ్, విష్ణు, శ్రీశైలం, సంపత్, మల్లేశ్, సయ్యద్ హసీప్, శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి ఎం. శరత్, సిబ్బంది, చంద్రకళ తదితరులు ఉన్నారు.

అంబరాన్నంటిన సీత్లా సంబురాలు



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న వెంకట్‌రాంరెడ్డి

కడ్తాల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొండ్రిగానిబోడు తండాలో శుక్రవారం సీత్లా వేడుకలు అంబరాన్నంటాయి. గిరిజనులు ర్యాలీగా సీత్లా అమ్మవారి ఆలయం వద్దకు చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బిచ్యానాయక్, బాల్‌రాజ్, షాబుద్దీన్, బిక్కు నాయక్, నేజ్యానాయక్, శ్రీను నాయక్, నాగ్యానాయక్, చందునాయక్, రమేశ్‌నాయక్, రమేశ్, నంగ్యానాయక్‌పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

యాచారం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీడీవో రాధారాణి కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మేడిపల్లి, తమ్మలోనిగూడ గ్రామాల్లో ఆమె పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. ఆయా గ్రామాల్లో ఆసరా పించన్ల పంపిణీ తీరును పరిశీలించారు. నడవలేని స్థితిలో ఉన్నవారి ఇంటికెళ్లి పింఛన్ పంపిణీ చేయాలని సూచించారు. ఎంపీడీవోతో కార్యాలయ పర్యవేక్షకురాలు శైలజ తదితరులు ఉన్నారు.

సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలి



సభా ప్రాంగణం వద్ద నాయకులు

మొయినాబాద్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): నేడు(శనివారం) మొయినాబాద్‌లో నిర్వహిస్తున్న సీపీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పర్వతాలు సభాప్రాంగణాన్ని సందర్శించారు. ఏర్పాట్లు పరిశీలించారు. వారు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి 400 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు చెప్పారు. సీపీఐ పేదల పక్షాన పోరాటం చేయడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు సభలకు హాజరవుతున్నట్లు చెప్పారు.

చదువుకోవడం ఇష్టంలేక విద్యార్థి ఆత్మహత్య

చేవెళ్ల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): చదువుకోవడం ఇష్టం లేని ఓ విద్యార్థి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు చేసుకున్న సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలూర్ గ్రామంలో చోటు చేసుకుంది. సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన ఎరుకల మహిపాల్ కుటుంబం బతుకుదెరువు కోసం కొన్ని నెలల క్రితం చేవెళ్ల మండలం ఆలూర్ గ్రామానికి వలస వచ్చారు. మహిపాల్ టైలర్ పని చేస్తూ పిల్లలను చదివిస్తున్నాడు. చిన్నకుమారుడు విజయ్‌కుమార్(20) ఇంటర్ పూర్తి చేశాడు. గత నెల వికారాబాద్‌లోని ఎస్ఏపీ కళాశాలలో డిగ్రీలో చేరాడు. చదువుపై ఇష్టం లేకపోవడంతో కళాశాలకు వెళ్లడం లేదు. ఈ నేపథ్యంలో కళాశాలకు వెళ్లమని తల్లిదండ్రులు పలుమార్లు మందలించారు. విజయ్‌కుమార్‌కు చదువుపై ఇష్టం లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాత్రి ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు మృతిచెందిన విజయ్‌ను చూసి బోరుమన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(ఐదో పేజీ తరువాయి)

విజయకేతనం ఎగురవేయాలన్నారు. జిల్లా పరిషత్తుతో పాటు అన్ని మండల పరిషత్తులను గెలిపించుకోవాలన్నారు. పేదబడుగు వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరిగి విస్తృత ప్రచారం చేయాలన్నారు. బీసీలకు న్యాయం జరిగేలా 42 శాతం రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో పోరాటం చేస్తున్నామన్నారు.

స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలి: మీనాక్షీ నటరాజన్

ఏఐసీసీ కార్యదర్శి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి నిజాయతీ కలిగిన కార్యకర్తలు ఉన్నారన్నారు. ఇది తమకెంతో గర్వకారణమన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా ఇచ్చిన మాట ప్రకారం సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని సూచించారు. అంతకు ముందు ఆమె నూలు వడికి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. చరక ద్వారా స్వదేశీ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, స్వయం ఉపాధికి అది చిహ్నమని ఆమె పేర్కొన్నారు. చరక ఉపయోగించే విధానం, వాడకంతో వచ్చే ఆత్మనిర్భరత, సమాజానికి ఉపయోగాల గురించి ఆమె వివరించారు. చేనేత వస్త్రాలు వాడడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం దేశ ఆర్థిక శక్తికి బలమని ఆమె తెలిపారు.



నూలు వడుకుతున్న మీనాక్షీనటరాజన్, పక్కన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కాంగ్రెస్ శ్రేణుల్లో నయా జోష్

జనహిత పాదయాత్ర విజయవంతం కావడం పట్ల పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వ్యక్తమవుతోంది. పరిగి నియోజకవర్గంలో చేపట్టిన ఈ కార్యక్రమం జిల్లాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో కొత్త జోష్ నింపింది. పాదయాత్రకు జిల్లాలో వచ్చిన స్పందన పట్ల పార్టీ రాష్ట్ర నాయకత్వం, మంత్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. మహేశ్‌కుమార్‌గౌడ్ టీపీసీసీ అధ్యక్షుడిగా నియామకమైన తర్వాత తొలిసారిగా చేపట్టిన పాదయాత్రకు ఉమ్మడి జిల్లాతో పాటు హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి పార్టీ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

కార్యకర్తల గౌరవం పెరిగేలా: మంత్రి శ్రీధర్‌బాబు



ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండేందుకే టీపీసీసీ పాదయాత్ర చేపట్టిందన్నారు. క్షేత్ర స్థాయిలో కార్యకర్తల గౌరవం పెరిగే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల్లో బలం ఉన్న వారికే పోటీ చేసే అవకాశం లభిస్తుందన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల గురించి కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వివరించాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు నిస్వార్థంగా, అంకితభావంతో పని చేసిన కార్యక్తలే పార్టీకి అసలైన శక్తి అన్నారు. ఎమ్మెల్యేలుగా తాము అనుభవిస్తున్న పదవులు కార్యకర్తల త్యాగ ఫలితమేనని చెప్పారు. ఇందిరమ్మ కన్న కలలు ప్రజాపాలనతో సాకారం అవుతున్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్‌దే విజయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, ఎమ్మెల్యేలు మనోహర్‌రెడ్డి, కాలే యాదయ్య, మల్‌రెడ్డి రంగారెడ్డి, పర్ణికారెడ్డి, కార్పొరేషన్ల చైర్మన్లు కల్వ సుజాత, బొర్రా జ్ఞానేశ్వర్, రంగారెడ్డి జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, రంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, పీసీసీ మాజీ కార్యదర్శి సత్యనారాయణ, జాతీయ యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కోలుకుంద సంతోష్‌కుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు లాల్‌కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న మహిళలు

మూడు విశ్వ విద్యాలయాల నిర్వహణతో చరిత్ర సృష్టించాం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ టౌన్, ఆగస్టు (ఆంధ్రజ్యోతి): మూడు విశ్వ విద్యాలయాలను నడుపుతూ విద్యారంగంలో సరికొత్త చరిత్ర సృష్టించామని మల్లారెడ్డి విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడ మల్లారెడ్డి(ఎంఆర్) డీమ్డ్ విశ్వవిద్యాలయం మొదటి సంవత్సరం విద్యార్థుల అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. బహుళ సంస్థల్లో నిపుణుల కొరత తీవ్రంగా ఉందన్నారు. ప్రధానంగా కృత్రిమ మేధా నిపుణుల కొరత చాలావరకు ఉందన్నారు. అందుకు తగ్గట్లు విద్యార్థులకు తమ విద్యాసంస్థల్లో బోధిస్తున్నట్లు తెలిపారు. తమ కళాశాలల్లో చదివిన విద్యార్థులు మంచి ప్లేస్‌మెంట్లతో ప్రపంచ నలుమూలాన స్థిరపడి ప్రపంచానికి కావాల్సిన సేవలను అందిస్తున్నారన్నారు. విద్యార్థులు బాగా చదివి గొప్పస్థాయికి ఎదగడానికి తమసంస్థలు ఎల్లవేళలా చేయూతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్‌సిటీ సంచాలకులు ప్రీతిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్ చిన్నం, డీన్ లు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు



ఎన్నికైన వారికి సన్మానం చేస్తున్న నాయకులు

కోట్‌పల్లి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు దక్కుతాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుందరి అనిల్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు శుక్రవారం బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో జిన్నారం, ఎన్కెపల్లి, గ్రామకమిటీ వేసి అధ్యక్షులను నియమించినట్లు తెలిపారు. జిన్నారం గ్రామ అధ్యక్షుడుగా ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హసీం, ఎన్కెపల్లి గ్రామ అధ్యక్షుడుగా రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏసులను ఏకగ్రీకంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, వెంకటేశ్‌యాదవ్, రాములు. మహేందర్, మల్లయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హై కోర్టు సీనియర్ న్యాయవాది రఘునాథ్

న్యాయవాదులందరూ ఏకం కావాలి

హై కోర్టు సీనియర్ న్యాయవాది రఘునాథ్

వికారాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): న్యాయవాదులందరూ ఏకమైతేనే న్యాయవాదుల రక్షణ చట్టం అమలవుతుందని హైకోర్టు సీనియర్ న్యాయవాది రఘునాథ్ పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయవాదుల సదస్సుకు హాజరై ఆట్లాడారు. రాష్ట్రంలో రోజురోజుకూ న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. దాడులు జరిగినప్పుడు కొద్ది రోజులు విధులు బహిష్కరించామన్నారు. పోలీసులు జారీ చేసే 41ఏ నోటీసులతో న్యాయవాదుల ఉపాధి ప్రమాదంలో పడుతుందన్నారు. అనంతరం రఘునాథ్‌ను బార్ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బస్వరాజ్ పటేల్, ఉపాధ్యక్షుడి శంకరయ్య, కార్యదర్శి వెంకట్ రెడ్డి, న్యాయవాదులు గోవర్ధన్ రెడ్డి, సంపూర్ణనంద్, గోపాలరెడ్డి, కమల్‌రెడ్డి, శ్రీనివాస్ రావు, యాదవరెడ్డి, టి.వెంకటేశ్, శకరయ్య, శుక్లవర్ధన్ రెడ్డి, కాయ్యుమ్, వసుంధర, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

కందుకూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముచ్చర్ల రెవెన్యూలోని 123 సర్వే నంబర్, దెబ్బడగూడ రెవెన్యూలోని 31 సర్వే నంబర్‌లో నెలకొని ఉన్న భూ వివాదాన్ని అధికారులు పరిష్కరించకుండా దెబ్బడగూడ రైతుల వద్ద ఫార్మాసిటీ పేరుతో భూములు తీసుకోవడం దారుణమని బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి ఆరోపించారు. దీనిపై గురువారం, శుక్రవారం అధికారులు, రైతుల మధ్య వివాదం తలెత్తడంతో అధికారులతో నర్సింహారెడ్డి మాట్లాడారు. రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఏడీ సర్వేయర్ శ్రీనివాస్, తహసీల్దార్ గోపాల్ కల్పించుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఫార్మా సిటీని రద్దు చేసి సేకరించిన భూములను తిరిగి ఇస్తామన్న కాంగ్రెస్ హామీని నిలబెట్టుకోవాలన్నారు. నాయకులు లక్ష్మణ్‌ముదిరాజ్, దేవేందర్‌రెడ్డి, జి.రాజేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, భూమిరెడ్డి, చెన్నారెడ్డి, జైపాల్‌నాయక్, సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న బొక్క నర్సింహారెడ్డి

ఎఫ్‌ఆర్‌ఎస్ అమలైనా విధులకు ఆలస్యం!



9:42 నిమిషాలకు ఖాళీగా దర్శనమిస్తున్న ఉపాధ్యాయుడి కుర్చీ

కొడంగల్ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల పరిస్థితి అధ్వానంగా ఉందనే ఆరోపణలు ఉన్నాయి. శుక్రవారం నుంచి పాఠశాలల్లో ఫేసియల్ రికగ్నైజ్ సిస్టమ్(ఎఫ్‌ఆర్‌ఎస్)ను ప్రభుత్వం అమలు చేసింది. అయితే కొడంగల్ మండలంలోని ప్యాలమద్ది తదితర గ్రామాల్లోని పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయానికి హాజరు కాలేదు. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు పెట్టినా ఉపాధ్యాయులు పాఠశాల సమయానికి రారు అనే ఆరోపణలు వెలువడుతున్నాయి.



వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు

ఆధునిక వెబ్ టెక్నాలజీపై దృష్టిసారించాలి

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఆధునిక వెబ్‌టెక్నాలజీపై దృష్టి సారించాలని అనురాగ్ యూనివర్సిటీ ఐటీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ నితీషాశర్మ తెలిపారు. పోచారం మున్సిపాలిటీ, వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో శుక్రవారం జరిగిన ఫ్రంట్ ఎండ్ డెవలప్‌మెంట్ వర్క్‌షాపు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అధునిక వెబ్ టెక్నాలజీలపై దృష్టిసారించాలని తెలిపారు. అధ్యాపకులు ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

రోస్టర్ జీవో 99ను రద్దు చేయాలి

ఘట్‌కేసర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణలోని రోస్టర్ జీవో 99ను రద్దు చేయాలని మాలమహానాడు జిల్లా కన్వీనర్ గుజ్జుక పరశురాం డిమాండ్ చేశారు. మాలమహానాడు ఆధ్వర్యంలో ఘట్‌కేసర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 99కు వ్యతిరేకంగా సామాజిక విద్రోహం దినంగా పాటిస్తూ నల్ల బ్యాడ్జీలను ధరించాలన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా మాలమహానాడు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.జీవో 99 వల్ల మాల విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బంది కలిగే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వం ఈనిర్ణయంపై పునరాలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నర్సింగ్‌రావు, పడిగం ప్రవీణ్, గడ్డం శ్రీనివాస్, గుమ్మడి రాము, భాస్కర్, సునీల్, కుమార్, బాబు తదితరులుపాఆల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలి

తాండూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ రోడ్డు మార్గంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే పేద ప్రజలకు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే.శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మల్కయ్యలు డిమాండ్ చేశారు. వారు తాండూరులో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజాపాలన పేరుతో ఏడాది గడిచినా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పూర్తిచేయకుండా, ప్రజలకు పంపిణీ చేయకుండా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి రెండుసార్లు అధికారంలోకి వచ్చి పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని వాపోయారు. అర్హులకు ప్రాధాన్యత ఇవ్వాలని లేదంటే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు మహిపాల్, సతీష్, రాములు, చంద్రప్ప పాల్గొన్నారు.

ఎర్రరాయి అక్రమ తవ్వకాలపై దాడులు

ఐదు ట్రాక్టర్లు, రెండు ఎస్కవేటర్లు స్వాధీనం



పోలీసులు పట్టుకున్న ట్రాక్టర్లు, ఎస్కవేటర్లు

పెద్దేముల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఎర్రరాయి అక్రమ తవ్వకాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. ఎర్రరాయిని అక్రమంగా తవ్వి తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు, తవ్వకాలకు ఉపయోగించిన రెండు ఎస్కవేటర్లను టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకొని పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లి, పాషాపూర్ శివారు ప్రాంతాల్లో ఎర్రరాయి నిక్షేపాలు ఉన్నాయి. ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో ఉన్న ఎర్రరాయి నిక్షేపాలను కర్ణాటక ప్రాంతానికి చెందిన కొంతమంది అక్రమంగా తవ్వకాలు చేపట్టి కర్ణాటకకు తరలిస్తున్నారు. ఇక్కడి ప్రాంతం నుంచి అక్రమంగా ఎర్రరాయి నిక్షేపాలను కర్ణాటక ప్రాంత వ్యాపారులు తరలిస్తున్నా ఇక్కడి అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయమై కొంతమంది నేరుగా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్పీ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు ఆదేశాలు జారీ చేయడంతో టాస్క్‌ఫోర్స్ సీఐ అన్వర్‌పాషా ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఐదు ట్రాక్టర్లు, రెండు ఎస్కవేటర్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిని పెద్దేముల్ పోలీసులకు అప్పగించారు. ఎర్రరాయి తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా, లేదా? అనే విషయమై విచారణ జరుపుతున్నామని పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ చెప్పారు.

కామ్రేడ్ కృష్ణమూర్తి సేవలు చిరస్మరణీయం

మంచాల, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధపోరాట యోధుడు కామ్రేడ్ కృష్ణమూర్తి సేవలు చిరస్మరణీయమని సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య కొనియాడారు. కృష్ణమూర్తి 19వ వర్ధంతిని శుక్రవారం మంచాలలోని స్మారకభవన్‌లో ఘనంగా నిర్వహించారు. జంగయ్య మాట్లాడుతూ నిజాం నవాబుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాటంలోని గెరిల్లా దళాలకు కృష్ణమూర్తి నేతృత్వం వహించారని గుర్తుచేశారు. సాయుధపోరాట స్ఫూర్తితో పేదల పక్షాన సమరశీల పోరాటాలు కొనసాగిస్తామని చెప్పారు. మండల కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, ఆవుల యాదయ్య, కాళ్ల జంగయ్య, అన్నారం లెనిన్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ఎస్సైగా సైదులు బాధ్యతల స్వీకరణ



యాచారం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ఎస్సైగా సైదులు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన నల్గొండ జిల్లా గుండాల నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై తేజంరెడ్డి గుండాల స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతీఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఫరూఖ్‌నగర్ ఏపీఎంగా జయమాలిని..



షాద్‌నగర్ : ఫరూఖ్‌నగర్ మండల ఏపీఎంగా జయమాలిని శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొందుర్గు మండలం ఏపీఎంగా పనిచేస్తున్న ఆమె ఇక్కడికి బదిలీపై వచ్చారు. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, కార్యదర్శి సులోచన తదితరులు ఏపీఎంను ఘనంగా సన్మానించారు.

పట్టుబడిన వాహనాలకు నేడు వేలం

యాచారం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం ఎక్సైజ్‌శాఖ అధికారులు ఇటీవల దాడులు చేసి సీజ్ చేసిన వాహనాలను నేడు(శనివారం) వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ సీతారాంరెడ్డి తెలిపారు. బజాజ్ ఆటో రూ.లక్షా 50వేలు, టీవీఎస్ ఎక్సెల్ రూ.15వేలు, మరో టీవీఎస్ ఎక్సెల్ రూ.1500 లకు ధర నిర్ణయించినట్లు చెప్పారు. ఆసక్తిగలవారు వేలంలో పాల్గొనే ముందు రూ.5వేలు డిపాజిట్ చేయాలన్నారు.

ఘనంగా బోనాలు

● ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు ● అమ్మవార్లకు నైవేద్యం సమర్పించిన మహిళలు

శంషాబాద్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): శంషాబాద్ కూరగాయల మార్కెట్‌లోని నల్లపోచమ్మ దేవాలయంలో శుక్రవారం సాయంత్రం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ సభ్యులు, అడ్తీదారులు, కమీషన్ ఏజెంట్‌లతో పాటు రైతులు ప్రతీయేడు శ్రావణమాసంతో నల్లపోచమ్మకు బోనాలు సమర్పిస్తారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డప్పుదరువుల మధ్య మార్కెట్‌లోని రోడ్లవెంట ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించారు. సుభాష్‌రెడ్డి, జీవీ సంజీవరావు, కె.దేవేందర్, మేకల సిద్దులు, ఎం.రత్నం, ఆర్.మల్లేష్, డి. కుమార్, కె.సతీష్, బుగ్గయ్య, తదితరులున్నారు.

శంకర్‌పల్లి : మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపాన గల విఠలేశ్వరాలయంలో మహాలక్ష్మి అమ్మవారికి శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా మహిళలు మంగళహారతులిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. కుంకుమార్చన, ఒడిబియ్యం పోసి, ప్రత్యేక పూజలుచేశారు.

చౌదరిగూడ : కొందుర్గు మండల కేంద్రంలో శ్రావణ మాసంలో జరిగే గాడిబావి పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. యువకుల కేరింతలు మధ్య బోనాల ఊరేగింపుగా గ్రామస్తులు పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు.



చౌదరిగూడ : బోనాలతో మహిళలు, నాయకులు



శంషాబాద్ : బోనాల వేడుకలు

బోనాల వేడుకలకు భారీ ఏర్పాట్లు

కడ్తాల్ : మండల కేంద్రంలో ఈనెల 16 నుంచి 19 వరకు బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పోచమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సత్యం యాదవ్ తెలిపారు. నాలుగు రోజుల వేడుకలకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పోచమ్మ దేవాలయం వద్ద బోనాల వేడుకలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వివి.ధ పార్టీల నాయకులు, కుల సంఘాల నేతలు పాల్గొన్నారు. భాస్కర్‌రెడ్డి, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, పాలాది ఆంజనేయులు, చేగూరి వెంకటేష్, గురిగళ్ల లక్ష్మయ్య, బీచ్యానాయక్, ఎర్రోళ్ల రాఘవేంద్, తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌పల్లి : విఠలేశ్వరాలయం లక్ష్మీదేవి అమ్మవారికి మంగళహారతి ఇస్తున్న మహిళలు

క్రైం కార్నర్

బైక్ ఢీకొని వ్యక్తి మృతి



దేశ్యానాయక్ మృతదేహం

కడ్తాల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): బైక్ ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సీఐ గంగాధర్ కథనం మేరకు.. కడ్తాల్ మండలంలోని వాసుదేవ్‌పూర్ పంచాయతీ చెన్నారం తండాకు చెందిన కేతావత్ దేశ్యానాయక్ గురువారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో కడ్తాల్ నుంచి గొర్లకుంట తండాకు నడుచుకుంటూ వెళ్తున్నాడు. హైదరాబాద్, శ్రీశైలం జాతీయ రహదారిపై మార్గమధ్యలో రాఘవేంద్ర హోటల్ వద్ద కల్వకుర్తి నుంచి హైదరాబాద్‌కు ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తి నడుచుకుంటూ వెళ్తున్న దేశ్యానాయక్‌ను అతివేగంగా ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన దేశ్యానాయక్‌ను స్థానికులు వెంటనే 108 వాహనంలో కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి సోదరుడు కిషన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

స్తంభానికి బైక్ ఢీకొని ఫీల్డ్ అసిస్టెంట్..



నర్సింహులు (ఫైల్)

షాబాద్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ మృతిచెందాడు. షాబాద్ ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి, స్థానికుల కథనం మేరకు.. మండల పరిధి మాచన్‌పల్లికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కోళ్ల నర్సింహులు(45) శుక్రవారం షాబాద్‌లోని ఉపాధిహామీ కార్యాలయం లో విధులు ముగించుకొని స్వగ్రామానికి బైక్‌పై బయలుదేరాడు. మార్గమధ్యలో తెలంగాణ మోడల్ స్కూల్ సమీపంలో రోడ్డుపక్కన హైటెన్షన్ స్తంభానికి ఢీకొనడంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెం దాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

శంషాబాద్ రూరల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యమైన ఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు నరేందర్ రెడ్డి కథనం మేరకు.. హమీదుల్లా నగర్‌కు చెందిన కావలి ప్రకాశ్ లేబర్‌గా పని చేస్తున్నాడు. జూలై 27న రాత్రి కూరగాయలు తీసుకొచ్చి ఇంట్లో ఇచ్చి బయటకు వెళ్లాడు. అప్పటి నుంచి అతడి ఫోన్ కలవడం లేదు. ఈమేరకు శుక్రవారం ప్రకాశ్ భార్య లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఏఐ పట్టేసింది!

(ఐదో పేజీ తరువాయి)

హాజరు కావడం లేదని పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించేందుకు, డుమ్మాలకు చెక్ పెట్టేందుకు పంచాయతీ శాఖ బయోమెట్రిక్, ఐరిష్ అటెండెన్స్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. దీనిపై కార్యదర్శులు పెద్ద ఎత్తున నిరసన, ఆందోళన చేపట్టడంతో వీటిని నిలిపివేసింది. దీని స్థానంలో ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ యాప్‌ను అమల్లోకి తీసుకువచ్చింది. ఈ యాప్‌ను గత 8 నెలలుగా అమలు చేస్తున్నారు. కార్యదర్శులు విధులు నిర్వర్తించే గ్రామ పంచాయతీ లోకేషన్‌కు వెళ్లి ప్రతీరోజు ఉదయం 10 గంటల వరకు ఫేస్ రికగ్నిషన్ యాప్ ద్వారా ఫొటో తీసి పంచాయతీ యాప్‌లో నమోదు చేసి అటెండెన్స్ వేసుకోవాలి. ఈ విషయంలో కొందరు కార్యదర్శులు దుర్వినియోగానికి పాల్పడ్డారు. ప్రభుత్వాన్ని, అధికారులను తప్పుదారి పట్టించి ఇద్దరు కార్యదర్శులు ఫేక్ అటెండెన్స్ వేశారు.

అలా వస్తారు.. ఇలా వెళ్తారు

ప్రజలకు వారధిలా ఉంటూ ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, ప్రభుత్వ పథకాల వివరాల గురించి ప్రజలకు చేరవేసేందుకు గత ప్రభుత్వం అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులను నియమించిన విషయం తెలిసిందే. కాని వారు మాత్రం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారని, అందుబాటులో ఉండరని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కేవలం తమ హాజరు నమోదు కోసం మాత్రమే అలా వచ్చి ఇలా వెళ్లిపోతుంటారని విమర్శిస్తున్నారు. సమస్యల గురించి వివరిస్తున్నా పట్టించుకోరని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో తిరుగుతూ తాగు నీరు, పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉంది. కాని వాటి గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

పెళ్లి కూతురును చూసేందుకు వెళ్లి..

ఓ పంచాయతీ కార్యదర్శి ఇటీవలే అతను పెళ్లి కూతురును చూసేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో అతను విధులకు హాజరు కాకుండానే హాజరైనట్లు ఫేక్ హాజరు వేసుకున్నాడు. నకిలీ హాజరు వ్యవహారంలో ఆ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్‌కు గురయ్యాడు. నిన్ను చూడటానికి నేను వచ్చిన రోజే నాకు ఇలా అశుభం జరిగింది... నీవు నష్ట జాతకురాలు.. అందుకే నాకు ఇలా జరిగిందంటూ కార్యదర్శి అమ్మాయిపై శాపనార్థాలు పెట్టినట్లు సమాచారం. కార్యదర్శి సెలవు పెట్టుకుని ఉంటే ఇలా జరిగేది కాదంటున్నారు కొందరు.

ఆమనగల్లు మండలం సింగంపల్లి కార్యదర్శి జంగయ్య, ఫరూక్‌నగర్ మండలం భీమారం కార్యరదర్శి అనిల్‌కుమార్ ఫేస్ రికగ్నిషన్ యాప్‌లో వీరికి బదులు ఇతరుల ఫొటోలను అప్‌లోడ్ చేశారు. ఇటీవలే ఈ యాప్ లింకును జిల్లా పంచాయతీ శాఖకు అనుసంధానం చేశారు. ప్రతీరోజు పంచాయతీ కార్యదర్శులు ఎవరెవరూ ఏయే ఫొటోలు అప్‌లోడ్ చేస్తున్నారనే విషయాన్ని పరిశీలిస్తున్న సమయంలో.. ఒకరి ఫొటోకు బదులుగా మరొకరిది అప్‌లోడ్ చేసిన విషయం ఏఐ ద్వారా వెలుగులోకి వచ్చింది. దీనిపై డీపీవో విచారణ చేపట్టారు. నకిలీ హాజరు వేసుకున్న పంచాయతీ కార్యదర్శులను గుర్తించారు. విషయాన్ని కలెక్టర్ నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మొదటి విడతలో ఇద్దరిపై సస్పెన్షన్ వేటు పడింది. మరో ఎనిమిది మందిపై అభియోగాలు రావడంతో షోకాజు నోటీసులు జారీ చేశారు. అందులో కొండన్నగూడ కార్యదర్శి నాగమణి, చౌలపల్లి కార్యదర్శి శ్రీనివాస్, దేవునిపల్లి కార్యదర్శి రాధిక, చిన్నచిలుకమర్రి కార్యదర్శి జగదీష్, కందివనం కార్యదర్శి స్వప్న, ఆమనగల్లు మండలంలో ఇద్దరు, షాబాద్‌లో ఒకరు ఉన్నారు. త్వరలో వీరిని సస్పెన్షన్ చేయడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది.

ఏఐ గురించి తెలియకనే తప్పులు

తమ హాజరు, పనితీరు విషయాల గురించి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వ్యవస్థపై పంచాయతీ కార్యదర్శులకు పెద్దగా అవగాహన లేదు. కేవలం ఎంపీడీవోలు, ఏపీవోలు మాత్రమే తమ గురించి పట్టించుకుంటారనే భ్రమలో మాత్రమే ఉన్నారు. భీమారం పంచాయతీ కార్యదర్శిని ఏఐ అధికారులే గుర్తించారన్న విషయం తెలియడంతో ఇతర కార్యదర్శులు జంగుతున్నారు. తమమీద కూడా ఇంతపెద్ద ఎత్తున నిఘా ఉందంటే నమ్మకలేకపోతున్నామని కొందరు కార్యదర్శులు వాపోతున్నారు. దీంతో ఇకనుంచి విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదన్న ఆలోచనకు వచ్చారు.

సింగంపల్లి కార్యదర్శి జంగయ్య సస్పెన్షన్

ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పి. జంగయ్య విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించడంతో సస్పెండ్ అయ్యాడు. ఏదైనా సమస్యను ఆయన దృష్టికి తీసుకుపోతే పట్టించుకోకుండా అవమానకరంగా మాట్లాడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. కాగా జంగయ్యను బదిలీ చేయాలని, చర్యలు తీసుకోవాలని కోరుతూ సింగంపల్లి గ్రామానికి చెందని మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మే 27న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించిన కలెక్టర్ నారాయణరెడ్డికి ఫిర్యాదు చేశారు. మంత్రి సీతక్కకు ఈ విషయంపై వినతిపత్రం అందజేశారు. కాగా, జంగయ్య మండల పరిధిలోని కొత్తకుంట తండా ఇన్‌చార్జి కార్యదర్శిగా పనిచేస్తున్నారు. జంగ య్య నకిలీ హాజరు అప్‌లోడ్ చేస్తున్నట్లు రాష్ట్ర అధికారులు గుర్తించారు. అతన్ని సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ జూలై 31న ఉత్తర్వులు జారీ చేశారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



దీక్షలో జేఏసీ నాయకులు

తలకొండపల్లి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఏర్పాటు కోసం అవసరమైతే ఆమరణ నిరహార దీక్ష ప్రారంభిస్తామని గట్టిప్పలపల్లి జేఏసీ నాయకులు ప్రకటించారు. గట్టిప్పలపల్లి ని మండల కేంద్రంగా ప్రకటించే వరకు పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు శుక్రవారం 272వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా దీక్షలో జేఏసీ నాయకులు, యువకులు, వివిధ పార్టీల నేతలు, మెదక్‌పల్లి, వెంకట్రావ్‌పేట, బొమ్మరాశి పల్లి గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీక్షలకు మద్దతుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. 11 గ్రామ పంచాయతీలను కలిపి గట్టిప్పలపల్లి ని మండల కేంద్రంగా ప్రకటించాలని మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్ , వైస్ చైర్మన్ శరత్‌చంద్ర, ఆంజనేయులుగౌడ్, కార్యదర్శి అనిల్‌లు కోరారు. రాష్ట్రప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే 11 మండలాల జాబితాలో గట్టిప్పలపల్లిని చేర్చాలని డిమాండ్ చేశారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న జేఏసీ నాయకులు

ఎస్సీ రిజర్వేషన్ 20 శాతానికి పెంచాలి

ఇబ్రహీంపట్నం/కడ్తాల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్ 20 శాతానికి పెంచాలని ఇబ్రహీంపట్నం మాల కులాల జేఏసీ కన్వీనర్ ఎల్.మారన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మాల కులాల జేఏసీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాక ముందు ఇచ్చిన అడ్మిషన్ నోటిఫికేషన్, ఉద్యోగ నోటిఫికేషన్, సంక్షేమ పథకాలలో వర్గీకరణ చేయవద్దన్నారు. ప్రైవేటు రంగంలో ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అలాగే మూసిన ప్రభుత్వరంగ సంస్థలను తిరిగి పునరిద్ధరించాలని డిమాండ్ చేశారు. మాల కులాలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ ఎస్సీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆగస్టు 1న బ్లాక్ డే ప్రకటిస్తూ, ఎస్సీ రిజర్వేషన్లను 15 శాతం నుంచి 20 శాతానికి పెంచాలని మాలమహానాడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కడ్తాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు భిక్షపతి, దశరథ్, చెన్నయ్య, పాండు, జంగయ్య, యాదయ్య, శ్రీకాంత్, శేఖర్, గిరి, శివ,మహేశ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల రిజర్వేషన్లపై ప్రభుత్వం కుట్ర

యాచారం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించినా.. ముస్లిం మైనార్టీలకు పది శాతం రిజర్వేషన్ కల్పించడానికి రేవంత్‌రెడ్డి సర్కార్ కుట్ర చేస్తోందని బీజేవైఎం రాష్ట్ర లీగల్‌సెల్ కన్వీనర్ పగడాల శ్రీశైలం ప్రకటనలో ఆరోపించారు. దేశంలో 58 ఏళ్లపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్.. బీసీలకు న్యాయం చేయలేకపోయిందని అన్నారు. కనీసం కులగణన చేయలేకపోయిందని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వం గుట్టుగా కుట్రకు తెరలేపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టడానికి బీసీలు ఉద్యమించాలన్నారు.

నేడు చేవెళ్లలో పెన్షన్‌దారుల సభ

● హాజరుకానున్న మందకృష్ణ మాదిగ



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చేవెళ్ల, ఆగస్టు 1(ఆంధ్ర జ్యోతి): నేడు(శనివారం) చేవెళ్ల పట్టణ కేంద్రంలో పెన్షన్‌దారుల సభ నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, రాష్ట్ర సీనియర్ నాయకుడు మాసాయిపేట యాదగిరి మాదిగ తెలిపారు. ఈమేరకు శుక్రవారం వారు చేవెళ్లలో నిర్వహించే పెన్షన్‌దారుల సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈసభ చేవెళ్ల పట్ట ణ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర గార్డెన్‌లో మధ్యాహ్నం ఒంటి గంటకు సభ ప్రారంభమవుతుందన్నారు. ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని చెప్పారు. పెన్షన్‌దారులు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఇళ్ల నిర్మాణానికి అనుమతులివ్వండి

● చౌదరిగూడ రెడ్‌హిల్స్ ప్లాట్ల యజమానులు

షాద్‌నగర్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): చౌదరిగూడ మండలం లాల్‌పహాడ్ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన రెడ్‌హిల్స్ వెంచర్‌లో ఇళ్ల నిర్మాణానికి అనుమతులివ్వాలని ప్లాట్ల యజమానులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రెడ్‌హిల్స్ వెంచర్ ప్లాట్ల యజమానులు బాలరాజ్, జంగమ్మ, వీరయ్య తదితరులు మాట్లాడుతూ 12ఏళ్ల క్రితం లాల్‌పహాడ్ గ్రామంలో ఏర్పాటుచేసిన రెడ్‌హిల్స్ వెంచర్‌లో ప్లాట్లు కొన్నామన్నారు. అయితే, ఈ వెంచర్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా కొందరు వ్యక్తులు కోర్టు నుంచి స్టేటస్‌కో ఆర్డర్ తీసుకువచ్చారని తెలిపారు. అన్ని అనుమతులు ఉన్నందునే ప్లాట్లు కొనుగోలు చేస్తే కొందరు వ్యక్తులు స్టేటస్‌కో ఆర్డర్‌ను అడ్డం పెట్టుకొని అందులో ఇండ్లు నిర్మించుకోకుండా అడ్డుతగులుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై అధికారులు జోక్యం చేసుకొని న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.



ఆందోళన చేస్తున్న రెడ్‌హిల్స్ ప్లాట్ల యజమానులు



అవగాహన కల్పిస్తున్న సొసైటీ ప్రతినిధులు

సీనియర్ సిటిజన్స్‌కు డిజిటల్ లిటరసీపై అవగాహన

శంషాబాద్ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్‌లో కిన్నెర వెల్ఫేర్ సొసైటీ, హెల్పేజ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సీనియర్ సిటిజన్స్‌కు డిజిటల్ లిటరసీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ నుంచి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు(సైబర్ క్రైమ్), సైబర్ క్రైమ్ ప్రతినిధులు హాజరై సీనియర్ సిటిజన్స్‌కు మొబైల్‌ఫోన్ వినియోగం, సురక్షితంగా డిజిటల్ లావాదేవీలు, సైబర్ నేరాలపై అవగాహ న కల్పించారు. సొసైటీ చైర్మన్ నాగచంద్రిక, దేవి, ప్రతినిధులు శ్యామ్, శాంతిప్రియ, మాజీ సర్పంచ్ పెంటయ్య, సుజాత, చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ రాఘవేందర్, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

పురుగుమందుల పిచికారీ జాగ్రత్తగా చేయాలి

షాబాద్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): రైతులు పురుగు మందులు పిచికారీ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జాతీయ మొక్కల ఆరోగ్య యాజమాన్య సంస్థ ప్రతినిధులు ఉదయభాను, గోవింద్‌కుమార్‌లు సూచించారు. వెల్‌స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిమ్మారెడ్డిగూడ గ్రామంలో రైతులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ పురుగుమందులు పిచికారీ చేయూ విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రోన్‌ల ద్వారా చేసే పిచికారీపై రైతులకు క్లుప్తంగా వివరించారు. ఏవో కృష్ణమోహన్, మాజీ సర్పంచ్ శకుంతల, మాజీ ఎంపీటీసీ మద్దూరి పాండు, ఏఈవో గీత, కార్యదర్శి రామచంద్రారెడ్డి, వెల్‌స్పన్ ఫౌండేషన్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

రేపటి నుంచి రేణుకా ఎల్లమ్మదేవి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

కడ్తాల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఎక్వాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ వేడుకలకు ముస్తాబైంది. ఈనెల 3 నుంచి 5 వరకు నిర్వహించే వేడుకలకు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. విగ్రహ ప్రతిష్ఠ వేడుకల విజయవంతానికి శుక్రవారం స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. పీఏసీఎస్ డైరెక్టర్ జోరు వీరయ్య, ఉత్సవ కమిటీ నాయకుడు పాలకుర్ల యాదయ్యగౌడ్, శంకర్‌లతో కలిసి ఆహ్వానపత్రిక(పోస్టర్)ను రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ఆమనగల్లు ఏఎంసీ వైస్‌చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్‌లు మండల కేంద్రంలో ఆవిష్కరించారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులకు ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికలను అందజేశారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జీఎల్ఎన్ రెడ్డి, వీరయ్య, భాస్కర్‌రెడ్డి, ఆనంద్

అధైర్యపడొద్దు అండగా ఉంటాం

కడ్తాల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): అధైర్యపడొద్దు.. అండగా ఉంటామని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటాని మనోధైర్యం కల్పించారు. కడ్తాల్ మాజీ సర్పంచ్ సిద్దిగారి చెన్నయ్యను శుక్రవారం జైపాల్‌యాదవ్ పరామర్శించారు. ఇటీవల చెన్నయ్య అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసిన జైపాల్‌యాదవ్ మాజీ జడ్పీటీసీ దరశథ్ నాయక్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డితో కలిసి పరామర్శించారు. బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, నరసింహ, లాయక్ అలీ, జైపాల్‌రెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.



చెన్నయ్యను పరామర్శిస్తున్న జైపాల్‌యాదవ్

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి



పార్టీలో చేరిన వారితో పట్నం అవినాష్‌రెడ్డి

షాబాద్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెదవేడు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈమేరకు అవినాష్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలిచ్చి మోసం చేసి అధికారంలోని వచ్చి ప్రజలను నట్టేట ముంచిందన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కేటీఆర్‌తో కలిసి పోరాడతామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పొన్న నర్సింహారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, నాయకులు అశోక్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, కృష్ణయ్య, బాల్‌రాజ్, ప్రసాద్, మాణిక్యరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి

కడ్తాల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి శ్రీనివాస్ రెడ్డి మొక్కలు నాటారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీచ్యానాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ చేగూరి వెంకటేష్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అలాగూ కౌన్సిల్ ఫర్‌గ్రీన్ రెవల్యూషన్ ఫౌండేషన్ సభ్యులు కడ్తాల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయుడు జంగయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, ఇంద్రారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, శోభా, భీముడు, యంగ్ ఎర్త్ లీడర్స్ సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, సీజీఆర్ సభ్యులు

సంక్షిప్తంగా..

చేవెళ్ల : శ్రావణ శుక్రవారం సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉన్న కొనగట్టు శివాలయాన్ని చేవెళ్ల తహసీల్దార్ బి.కృష్ణయ్య, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డిలు దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త చైర్మన్ వసంతం వారిని సత్కరించారు. శ్రీ భ్రమరాం సమేత మల్లికార్జునస్వామి వారికి, అమ్మవార్లకు వారు ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కేసారం మాజీ సర్పంచ్ రమేశ్‌గౌడ్, కాసుల రాముగౌడ్, సాయికిరణ్‌గౌడ్, సీతారాంరెడ్డి, జైన్‌రామ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి ఏన్నారు.

షాబాద్ : బహ్మకుమారీల ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో షాబాద్, నాగర్‌గూడ బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం పలువురికి రాఖీలు కట్టారు. బ్రహ్మకుమారి బీకే లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ కార్యక్రమంలో బీకేలు మంజుల, శకుంతల, శివకుమార్, రమేష్, శకుంతల, మంజుల, రాజయ్య, బస్వరాజ్, కృష్ణ, తదితరుల పాల్గొన్నారు.

కేశంపేట : సామాజిక పింఛన్ల పంపిణీని నేటి(శనివారం) వరకు పూర్తి చేయాలని బీపీఎంలను కేశంపేట ఇన్‌చార్జి ఎంపీడీవో కిష్టయ్య ఆదేశించారు. సంగెం, పుట్టోనిగూడ, వేములనర్వ, కేశంపేట పింఛన్ పంపిణీ కేంద్రాలను పరిశీలించారు. మండలంలో 70 శా తం మాత్రమే పంపిణీ పూర్తయ్యిందని, ఫే స్ రికగ్నిషన్ ద్వారా పింఛన్లు పంపిణీ జరుగుతుందని, అది రానివారికి కార్యదర్శి తంబ్ ఇంప్రెషన్‌ద్వారా పింఛన్లు అందించా లన్నారు. సెక్షన్ అసిస్టెంట్ జయప్రకాశ్ ఉన్నారు.

షాబాద్ : విద్యార్థుల చదువే దేశానికి వెలుగు తెస్తుందని మండల విద్యాధికారి లక్ష్మణ్‌నాయక్ అన్నారు. నాగర్‌గూడకు చెందిన నరేందర్ విద్యార్థులకు నోట్‌బుక్స్, టైలు, బెల్టులు, ఐడీ కార్డులు అందజేశారు. ఆదే గ్రామానికి చెందిన విఠల్‌గౌడ్ పాఠశాలలో ప్యూరిఫయర్‌ను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణ, టీచర్లు విష్ణువర్ధన్‌రెడ్డి, కవిత, గ్రామస్తులు వెంకటేష్, ముక్తార్ సలీం విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటలతో సృజనాత్మకత వెలికితీత



చెస్‌బోర్డులు అందజేస్తున్న పద్మారెడ్డి

మాడ్గుల, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయటానికి ఆటలు ఎంతో ఉపయోగపడుతాయిన సీఎం రేవంత్‌రెడ్డి మామ, అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం పాలమూరు ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సౌజన్యంతో దాత, పూర్వపు విద్యార్థి ఎన్ఆర్ఐ సూదిని రవిందర్‌రెడ్డి సహకారంతో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు చెస్ బోర్డులు, షూస్, బెల్టులు, టైలను అందజేశారు. ఈమేరకు 150 చెస్‌బోర్డులను సూదిని పద్మారెడ్డి చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులకు అందచేశారు. ఎన్ఆర్ఐ సూదిని రవిందర్‌రెడ్డి రూ.40వేలు, మసున విష్ణు రూ.20వేలు సమకూర్చి 230మందికి షూస్, టై, బెల్టులను మాడ్గుల ఉన్నత పాఠశాల విద్యార్థులకు సూదిని పద్మారెడ్డి చేతులమీదుగా అందజేశారు.